ప్రజాశక్తి
శుక్రవారం 10 మే 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఎరుపెక్కిన గాజువాక

- ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గంలో భారీ బైకు ర్యాలీ
- వేలాదిగా తరలొచ్చిన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ శ్రేణులు
- జగ్గునాయుడు, సత్యారెడ్డి గెలిస్తే 'ఉక్కు' రక్షణ, విశాఖ అభివృద్ధి సాధ్యం : బివి.రాఘవులు

గాజువాక సభలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

గాజువాక రహదారిలో సాగుతున్న భారీ బైకు ర్యాలీ

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

గాజువాక ఎరుపెక్కింది. ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఉత్తేజ, ఉత్సాహపూరిత వాతావరణానికి గాజువాక గురువారం వేదికైంది. సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, కాంగ్రెస్ విశాఖ ఎంపీ అభ్యర్థి పి.సత్యారెడ్డి గెలుపును కాంక్షిస్తూ గురువారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ సిపిఎం, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల కార్యకర్తలు గాజువాక నియోజకవర్గమంతటా భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో పలుచోట్ల జరిగిన సభల్లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి. రాఘవులు మాట్లాడారు. ఈ ఎన్నికల్లో సిపిఎం, ఇండియా బ్లాక్ గెలిస్తేనే ప్రభుత్వ రంగ సంస్థలకు మిగతా 2లో..

ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

జగన్ హయాంలో రాష్ట్రం సర్వనాశనం

విశాఖ ఉత్తర నియోజకవర్గం సభలో చంద్రబాబు

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

జగన్ హయాంలో రాష్ట్రం సర్వనాశనమైందని, వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని సీతంపేట కూడలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2019లో రాష్ట్రానికి మంచి చేస్తానని మాయమాటలు చెప్పి జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. ఈసారీ మాయమాటలు చెబుతున్నారని, వాటిని నమ్మి ఓటేస్తే రాష్ట్ర అభివృద్ధికి ప్రమాదమన్నారు. అమరావతి ఆగిపోతుందని, పోలవరం నిర్మాణం నిలిచిపోతుందని, ఊరుకో రౌడీ, బజారుకో కబ్జాదారుడు తయారవుతాడని అన్నారు.

ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సోలార్ వ్యవస్థ ద్వారా 2 రూపాయలకు దొరికే కరెంటును 9 రూపాయలకు కొంటున్నారని తెలిపారు. ముందు చూపు లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. సభలో విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, బిజెపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

(ప్రధాన వార్త మెయిన్ పేజీలో..)

మోడీకి కౌంట్‌డౌన్ ప్రారంభం

వార్త సెంటర్ స్ప్రెడ్‌లో..

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర

వార్త 8లో..

పవర్ లిఫ్టింగ్ పోటీలకు డైట్ విద్యార్థి ఎంపిక

వార్త 8లో..

ఎన్నికల పనులు పూర్తి

ప్రజాశక్తి-విశాఖపట్నం : విశాఖ జిల్లాలో ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, సీపీలు, ఎస్పీలతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమలుపై మీనా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విశాఖ నుంచి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంలకు సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తయిందని తెలిపారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. క్లిష్టమైన పోలింగ్ స్టేషన్ల వద్ద అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటుచేసామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా చర్యలు చేపట్టామని సిపి వివరించారు. డిఆర్ఓ కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ఆశాలకు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ : ఎన్నికల విధుల్లో పాల్గొనే ఆశా వర్కర్స్‌కు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలని, భోజనం సరఫరా చెయ్యాలని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు పి.మణి డిమాండ్ చేశారు. గురువారం ఆశాలతో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 13న ఎన్నికల రోజున ఉదయం మిగతా 2లో..

చందనోత్సవ ఏర్పాట్ల పరిశీలన

వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్

ప్రజాశక్తి – విశాఖపట్నం : సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవ ఏర్పాట్లను విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున గురువారం సాయంత్రం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్‌అశోక్, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, సింహాచలం ఈవో శ్రీనివాసమూర్తి, ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు.

ముందుగా కొండ దిగువున తొలి పావంచ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి మినీ బస్సు ద్వారా కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను మిగతా 2లో..

ఏర్పాట్లును పరిశీలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, సిపి రవిశంకర్

మొదటి పేజీ తరువాయి..

ఎరుపెక్కిన గాజువాక

రక్షణ ఉంటుందని, ప్రజాస్వామ్య హక్కులు నిలబడతాయని అన్నారు. టిడిపి, వైసిపిలకు ఓట్లేస్తే వారు స్టీల్‌ప్లాంట్‌ను మాయం చేస్తారని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలపై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఎవరిని గెలిపించుకుంటే దేశానికి, రాష్ట్రానికి, అదేవిధంగా స్టీల్‌ప్లాంట్‌కు మేలు జరుగుతుందో ప్రజలే నిర్ణయించాలన్నారు. బిజెపి రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని రాఘవులు వివరించారు. కార్మికుల పోరాటాలే ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకున్నాయి తప్ప దీనిలో రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆయన ఉద్ఘాటించారు. ఉక్కు పరిరక్షణ పోరాటంలో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ త్యాగాలతో ఏర్పడిన విషయాన్ని గుర్తుచేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఇండియా బ్లాక్ గెలుపు ఎంతో అవసరమన్నారు. సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ తాను గెలిస్తే ఉక్కు పరిరక్షణకు, స్థానిక సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. మూడేళ్లుగా నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం రిలే దీక్షలు నిర్వహిస్తున్నామని, ఆ పోరాటానికి తాను నాయకత్వం వహిస్తూ, అందులో భాగస్వామినయ్యానని తెలిపారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తే ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతానన్నారు. కాంగ్రెస్ విశాఖ ఎంపీ అభ్యర్థి పి.సత్యారెడ్డి మాట్లాడుతూ ఉక్కుపై మోడీ తీరు పట్ల మండిపడ్డారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడతామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించామని తెలిపారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ పాల్గొన్నారు.

భారీ బైకు ర్యాలీ

గాజువాక : జగ్గునాయుడు, సత్యారెడ్డిల గెలుపును కాంక్షిస్తూ గురువారం ఉదయం 6.30 గంటలకు జింక్ గేటు వద్ద భారీ బైకు ర్యాలీ ప్రారంభమైంది. సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు ఈ ర్యాలీని ప్రారంభించారు. ఓపెన్ టాప్ జీపులో అభ్యర్థులు నిల్చొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బైకు ర్యాలీ కొత్త గాజువాక, బీసీ రోడ్, భానోజీ తోట, వికాస్‌నగర్, యాతపాలెం, సత్యనారాయణపురం, కొంగపాలెం, అయ్యన్నపాలెం, పాత అయ్యన్నపాలెం, పెదగంట్యాడ జంక్షన్, సిద్దేశ్వరం, సమతా నగర్, బాల చెరువు, నడుపూరు, సనత్ నగర్, వంటిల్లు జంక్షన్, పాత గాజువాక, అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం, శ్రీనగర్, సుందరయ్య కాలనీ, అగనంపూడి, వడ్లపూడి, కూర్మన్నపాలెం మీదుగా స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌నకు చేరుకుని అక్కడ ముగిసింది. వర్షంలోనూ ఈ ర్యాలీ ఉత్సాహపూరితంగా సాగింది. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు, హస్తం గుర్తుకు ఓట్లు వేయాలంటూ ర్యాలీలో పాల్గొన్న వారంతా పెద్దపెట్టున నినదిస్తూ సాగారు. బైకు ర్యాలీ, సభల్లో సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సీనియర్ నాయకులు ఎన్.రామారావు, జె.అయోధ్యరామ్, పి.శ్రీనివాసరాజు, యు.రామస్వామి, ఆర్‌కెఎస్‌వి.కుమార్, జగన్, రాంబాబు, సిపిఐ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, అచ్యుతరావు, కాంగ్రెస్ నాయకులు గవర వెంకటరమణ, కె.దేవుడు తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవ ఏర్పాట్ల పరిశీలన

పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై జివిఎంసి పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూ.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఎండ వేడిమి నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ షామియానాలు ఏర్పాటు చేయాలని, షామియానాలు లేని చోట కింద కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వేయాలని ఆదేశించారు.

దర్శనాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అనౌన్స్ చేయించాలని, విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ లైన్లలో, హోల్టింగ్ ప్రాంతాల్లో తాగునీరు సమకూర్చాలని, ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు పెట్టాలని ఆదేశించారు. బయో టాయిలెట్లను తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్రధాన ద్వారం గుండా ఆలయంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, జివిఎంసి, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలి

ఆరుగంటల నుంచి, సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు పోలింగ్ బూత్‌ల వద్ద వైద్యశిబిరాలు, ఇతర విధులను నిర్దేశిస్తూ ప్రభుత్వం హుకుం జారీ చేసిందన్నారు. అయితే ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి ఇచ్చే అలవెన్స్, మధ్యాహ్నభోజనం వంటి సౌకర్యాలు ఆశాలకు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే దీనిపై ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మేరీ, కోశాధికారి వై.సీతారత్నం పాల్గొన్నారు.

ఈసారి గెలిపించకుంటే ఎన్నికల్లో పోటీ చేయను!

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: విశాఖ ఎంపీగా, గాజువాక ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఈ సారి గెలిపించకుంటే ముందు ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ.పాల్ స్పష్టం చేశారు. గురువారం రైల్వే న్యూకాలనీలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, వైసిపి, ఎన్‌డిఎ కూటమిలలో ఎవరికి ఓటేసినా,వారు నెగ్గిన తర్వాత మోడీ భజన చేస్తారన్నారు. ఐదేళ్లలో ఇదే జరిగిందన్నారు. ఈసారైనా వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించకుండా ఉద్యోగులు, నిర్వాసితులకు అప్పగిస్తే నడుపుకుంటారన్నారు. తాను గెలిస్తే వందరోజుల్లో విశాఖను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రాన్ని రెండు అగ్రకులాల పరిపాలనకు చెక్ పెట్టి, బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, విశాఖ ఎంపీ అభ్యర్థి అందుకూరి విజయ భాస్కర్ అన్నారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలు, సమాజ ప్రగతి కోసం పోటీ చేస్తున్న తనను ఇవిఎం సీరియల్‌లో ఐదో నెంబరులో బాకా గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. తమ పార్టీ తరుపున రాష్ట్రంలో మూడు ఎంపీ, ఏడు ఎమ్మెల్యే స్థానాల్లో పోటీచేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ నాయకులు సత్యనారాయణ, విజయనిర్మల, రాష్ట్ర అధ్యక్షుడు మాదిరెడ్డి రఘునాథ రెడ్డి పాల్గొన్నారు

ఓటర్ల కోసం వాహనాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-సీలేరు : మారుమూల గిరిజన గ్రామాల్లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా వాహన సదుపాయాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు గాలికొండ ఎంపిటిసి సభ్యులు అంపరంగి బుజ్జిబాబు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జీకే వీధి మండలంలోని పలు మారుమూల గ్రామాలకు పోలింగ్ బూత్‌లు దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేశారని తెలిపారు. దారకొండ పంచాయితీ పరిధిలోని తడకపల్లి, పెబ్బేంపల్లి, గొల్లపల్లి గ్రామాలకు సప్పర్లలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారని, ఆ గ్రామాల ఓటర్లు ఓటు వేయడానికి 25 నుంచి 30 కిలోమీటర్లు రావాల్సి ఉందని చెప్పారు. గుమ్మిరేవుల పంచాయతీ పరిధి గ్రామాల్లో ఉన్న ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలంటే సుమారు 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలింగ్ బూత్‌కి వెళ్ళవలసిన పరిస్థితి ఉందన్నారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011) (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Ganesh Kumar Vasupalli son of Late V.Ramana,aged 60 (Sixty) years, resident of D No. 38-35-7, Ranaprathap Nagar, Marripalem, Visakhapatnam-530018..**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RAITHU CONGRESS PARTY (YSRCP)**

(Independent candidates should write "Independent: here)

Name of Election : **GENERAL ELECTIONS HOM/APLA-2024**

Name of Constituency : **VISAKHAPATNAM SOUTH CONSTITUENCY (22)**

I, Ganesh Kumar Vasupalli , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

S. NO	Pending criminal cases			Details about case of conviction for criminal offences	
	Name of Court	Case No and status of case	Section (s) of acts concerned and description of offence(s)	Name of court & date (s) of order (s)	Description of offence (s)& punishment imposed
1	Not Applicable	1.Cr.No.364/2019 pending with Air Port Zone Police Station, Kancharapalem, Visakhapatnam	Under Section 353, 341, R/w 34 of IPC as A-9 Dharna at NAD kotha road visakhapatnam	Not Applicable	Not Applicable
2	before the Honourable High Court of Andhra Pradesh Amaravathi	Clr Appeal 635/2023.	Under Section 324 of IPC Causing hurt with a weapon	Additional Metropolitan Sessions Judge at Visakhapatnam dated 11-08-2023	In S.C 92/2019 the Honourable Additional Metropolitan Sessions Judge at Visakhapatnam convicted the accused for rigorous imprisonment for a period of six months and amount fine of Rs.5000/- the same was suspended by the Honourable High Court until disposal of Crl. Appeal No.635/2023.
3	before the Honourable Special Court for MPs and MLAs held at Vijayawada.	3.C.C.No. 8/2022	171 H, 341, 188 R / W 34 IPC Violation of model code of conduct	Not Applicable	Not Applicable
4	before the Honourable Special Court for MPs and MLAs at Vijayawada.	C.C 10/2022	171 H, 188 IPC Violation of model code of conduct	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- (Ganesh Kumar Vasupalli)
VISAKHAPATNAM SOUTH CONSTITUENCY (22)

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పిఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు ఆధ్వర్యాన గర్భిణులకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య వైద్య సేవలందించారు. హైరిస్క్ గర్భిణులకు అవసరమైన చికిత్సను అందించారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 70 మంది గర్భిణులు వైద్య సేవలు పొందారు. అందరికీ అవసరమైన ల్యాబ్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు మాట్లాడుతూ గర్భిణిలు పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా గాయత్రి వైద్య కళాశాల యాజమాన్యం గర్భిణులకు ఉచితంగా ప్రోటీన్ పౌడర్‌ను అందించింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్, పార్వతమ్మ, ఫార్మసీ ఆఫీసర్ జయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు, గాయత్రి వైద్య కళాశాల ప్రతినిధులు మామిడి పద్మారావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

జిమ్సర్ వైద్య విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-మధురవాడ : రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 100 మంది వైద్యవిద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్‌టిఆర్ రక్తనిధితో పాటు జిమ్సర్ రక్తనిధి వైద్యబృందం హాజరయ్యారు. జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం అవసరాన్ని వివరించారు. ఏటా దేశంలో 5కోట్ల యూనిట్ల రక్తం అవసరం ఉండగా 2.5 కోట్ల యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందన్నారు. స్వచ్ఛంద రక్తదానం కోసం ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th september 2018, of Hon'ble supreme court in WP (Civil) No 536 of 2011 (Public interest foundation & Ors. vs. Union of india & Anr)
Name and address of candidate: **ATTILI VIMALA**
Name of the political Party: **Communist Party of india (CPI).**
(Independent candidates should write "Independent" here)
Name of Election: Andra Pradesh General Election.
Name of Constituency: No.24 Visakhapatnam West Assembly Constituency.
I **ATTILI VIMALA** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

పట్టిక

(a)	FIR నంబర్‌తో సంబంధిత పోలీస్ స్టేషన్ పేరు మరియు చిరునామా	CR No 319/2017 II టౌన్ పోలీస్ స్టేషన్, విశాఖపట్నం	CR No 596/2017 III టౌన్ పోలీసు స్టేషన్ విశాఖపట్నం	CR No 352/2016 ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్, విశాఖపట్నం
(b)	కోర్టు పేరుతో కేసు సంఖ్య	సిసి నెం.2695/2021 IInd Acm కోర్టు విశాఖపట్నం	సిసి నెం.434/2018 IIIrd AJCJ కోర్టు విశాఖపట్నం	సిసి నెం.208/16 IIIrd Acm కోర్టు విశాఖపట్నం
(c)	ప్రమేయం ఉన్న సంబంధిత చట్టాలు/కోడ్‌ల సెక్షన్ (లు) (విభాగం యొక్క సంఖ్యను ఇవ్వండి, ఉదా IPC యొక్క సెక్షన్...మొదలైనవి)	u/s 143, 269 435 IPC	U/sec 143, 188, 341, 353 R/w 34 IPC	Sec 341, 283, R/w 34 IPC
(d)	నేరం యొక్క సంక్షిప్త వివరణ	పౌర హక్కుల కోసం ధర్నా నిర్వహించగా ఇతర ప్రజా సంఘాల నేతలతో కలిపి నమోదైనవి	అందాల పోటీలను నిర్వహణను నిరసిస్తూ మహిళా సంఘాలు నిర్వహించిన ఆందోళన సందర్భంగా నమోదైనవి	ప్రత్యేక హోదా కోరుతూ ప్రజాప్రతినిధుల వైఖరిపై ఆందోళనలో పాల్గొన్న సందర్భంగా నమోదైనవి
(e)	అభియోగాలు రూపొందించబడినవా (అవును లేదా కాదు అని పేర్కొనండి)	అవును	అవును	అవును
(f)	పైన (e)కి సమాధానం అవును అయితే, ఛార్జీలు రూపొందించబడిన తేదీని తెలియజేయండి	25-10-2017	29-10-2017	11-09-2016
(g)	ప్రొసీడింగ్స్‌కు వ్యతిరేకంగా పునర్విమర్శ కోసం ఏదైనా అప్పీల్/దరఖాస్తు దాఖలు చేయబడిందా (అవును లేదా కాదు అని పేర్కొనండి)	కాదు	కాదు	కాదు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

తెలుగుశక్తి అధ్యక్షులు బివి.రామ్

ప్రజాశక్తి -భీమునిపట్నం : వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రస్తుత ఎన్నికల్లో ఫలితాలే రుజువు చేస్తాయన్నారు. వైసిపి మేనిఫెస్టోలో పొందుపర్చిన మద్యపాన నిషేధం అమలు హామీ ఏమైందని ప్రశ్నించారు. పోలవరం, సుజల స్రవంతి నీటి ప్రాజెక్టులు పడకేశాయని విమర్శించారు. విలేకరుల సమావేశంలోటిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు డాక్టర్ పప్పూర్ నికుంజ్, బొల్లినేని వెంకటేశ్వర రావు పాల్గొన్నారు

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25" September, 2018, of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Nameandaddressof candidate : **PALLA SRINIVASA RAO,** S/o. Simhachalam, D.No.9-1-177 High School Road, Gajuwaka Visakhapatnam-26.
Name of political party : **TELUGU DESAM PARTY**
(Independent candidates shouldwrite "Independent" here)
Name of Election : **General Election to Legislative Assembly of Andhrpradesh, 2024**
Name of Constituency : **25-Gajuwaka Constituency**

I **PALLA SRINIVASA RAO**, a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal Antecedents:

(A) Pending Criminal Cases:

Sl. No.	Name of Court	Case No. And Dated	Status of Cases (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	III ACMM Court Gajuwaka, Visakha patnam	**Crime No. 760/2020 of Gajuwak PS Vide CC. 888/ 2021**	Stay By High Court of A.P.	U/s 269 of IPC : Negligent act likely to spread infection of any diseases dangerous to life
2.	III ACMM Court Gaju waka, Visakha patnam	**Crime No. 745/2020 of Gajuwak PS Vide CC. 889/ 2021**	Stay By High Court of A.P.	U/s 269 : Negligent act likely to spread infection of any diseases dangerous to life U/s 271 : Disobedience to Quarantine Rule U/s 336 : Any act so reshly or negligently as to endanger human life or the personal safety of others
3.	CMM Court Visakha patnam	**Crime No. 259/2020 3 Town PS**	Stay By High Court of A.P.	U/s 143 : whoever is member of unlawful assembly U/s 283 : who ever by doing any act or by omitting to take order any property in his possession or under his charges causes danger, obstructions or injurning to any person in any public way or public line off navigations. 353 : Assault or use of criminal force to deter public servant from discharge of his duty

(B) Details about cases of conviction for criminal offences.

SI No	Name of Court & date(s)of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

sd/- PALLA SRINIVASA RAO,
25-Gajuwaka Constituency

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
శుక్రవారం
10 మే 2024

కలం మాట

రంగుటద్దాలు

వాళ్లకు తెలీదు
మా కళ్లకేమున్నాయో!
వాళ్లు చూడరు
మా కళ్లలో ఏమి దాగున్నాయో!
మా ఎర్రజీరల కళ్ల సవ్వడి వినిపించుకోరు
మా కళ్ల నుంచి కారే కన్నీటి చారికలు
వాళ్లకు కనబడవు-
ఒకడు పసుపురంగు
కళ్లద్దాలతో చూడమంటాడు
మరొకడు నీలిరంగు
అద్దాలు పెట్టమంటాడు
ఇంకొడు నారింజ రంగు
కళ్లద్దాలు తొడగమంటాడు
కానీ-వాళ్లకు తెలీదు
మా కళ్లకేమున్నాయో
మేము ఎటువైపు చూస్తున్నామో
వాళ్లకు కనపడదు
వాళ్లు మా కళ్ల ఆశలు గుర్తించరు-

రంగుల కళ్లద్దాలతో చూసేవాళ్లకు
వాస్తవ దృశ్యాలు కనుమరుగౌతాయి-

మా కలల్ని
కళావిహీనం చేసే రంగుటద్దాలు
మా నిర్మల చూపుల్లో
కల్మషాలు నింపుతున్న అద్దాలు
అబద్ధాల అష్టావధానాలతో
సత్యాన్ని ఏమార్చే అద్దాలు
హింస, విద్వేషాలు రగిల్చే రంగుటద్దాలు
రంగు రంగుల
మాటల యుద్ధాలు మార్మోగిస్తున్నారు

ఇది ఓటు కాలం కదా!
ఏనాడు ప్రజల ముఖం చూడని వాళ్లు
ఓ రంగుటద్దాన్ని కొనేసి
ప్రజా సేవకుల ముసుగేస్తున్నారు
అమాంతం ఆకాశం నుండి ఊడిపడి
కార్పొరేట్ కళ్లద్దాలు ధరించి
ప్రణాళికల పేపర్ పల్లకీల్లో
కస్టమర్ దేవుళ్లను మోస్తున్నారు
ప్రలోభాల అయస్కాంత క్షేత్రాల్లోకి
లాగుతున్నారు
ఓటును వ్యాపారం చేస్తున్నారు-
ఇది ఓటు కాలం కదా!

అనాలోచిత ఓటు
చీకటి చేతుల్లో బంధింపబడుతుంది
విచక్షణ కోల్పోయిన ఓటు
భవితను అంధత్వంలోకి నెట్టేస్తుంది

ఇది ఓటు కాలం కదా!
ఇది ఓటరు సమయం కదా!
మన బతుకుల్లో
సత్యాన్ని శోధించ కలిగే అద్దాలు
మన కళ్లలోని
ఆవేదన చూడగలిగే అద్దాలు
మన రెప్పల చాటున కన్నీటి కథల్ని
చదివే అద్దాలు
ఆ... అద్దాలు-
ఆ అద్దాలే -కావాలిప్పుడు
ప్రజాస్వామ్య దృష్టిని కలిగివున్న అద్దాలు
లౌకికవాద చూపులున్న అద్దాలు
రాజ్యాంగపు వెలుగులు
ప్రతిబింబిస్తున్న అద్దాలు
ఆ...అద్దాలు
ఆ అద్దాలే- కావాలిప్పుడు-

ఇది ఓటర్ సంధ్యా సమయం
దేశపు కొత్తవెలుగుల కోసం
అన్వేషించే తరుణం
ఇది భావితరాల చీకట్లను చీల్చే క్షణం
చీకట్లను తిట్టుకుంటూ కూర్చునే కంటే
ఓటు దివిటీ కాంతిలో
సహజత్వం నిండిన కళ్లతో అడుగేద్దాం
సమతా స్వేచ్ఛా భారతిని తిలకిస్తూ
చైతన్య కాంతిపుంజంలా కదలిపోదాం
రాజ్యాంగ విలువల్ని కాపాడుకుందాం-

- బొడ్డ కూర్మారావు,
మొబైల్ : 99595 00360

పంచకర్లను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ మండలం రావాడ పంచాయితీ పరిధి జల్లెలపాలెం గ్రామంలో వైసిపి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబును గెలిపించాలని కోరుతూ గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వియ్యపు చిన్నా, మోటురు హరిబాబు, మోటూరు కాశీ, మేడిశెట్టి అప్పల నాయుడు, మేడిశెట్టి అప్పలనర్స, మేడిశెట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు

జనసేనలో పలువురు చేరిక

మండలంలోని వాడచీపురుపల్లి గ్రామ పంచాయతీ శివారు గొరుసువానిపాలెం గ్రామానికి చెందిన వైసిపి యూత్ లీడర్ వెంపాడ శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో కలిసి బుధవారం రాత్రి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారికి పంచకర్ల రమేష్ బాబు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జనసేన మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ కాసులు, నాయకులు బుగుడి రామ గోవింద్, మొటూరు సన్యాసినాయుడు, వెలుగుల అనిల్ పాల్గొన్నారు.

ఓటర్లకు ప్రలోభాల ఎర..!

ఎన్నికలంటేనే పంపకాలు.. అందులో అక్రమాలు.. అంచనాలకు మించి అభ్యర్థుల వ్యయాలు.. వెరసి ఓటర్లను తిప్పకునే ప్రలోభాలు... విశాఖ నగరంతోపాటు పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో సర్వే సర్వత్రా ఇదే దర్శనమిస్తోంది. తాజా ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ సహా జైభారత్ వంటి పార్టీలే కాకుండా ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీల నేతలు ఓటమి భయంతో అల్లాడుతున్నారు. వార్డుల వారీగా తన అనుచర గణంతో టిడిపి, వైసిపి రెండూ ఓటర్లను తమవైపు తిప్పకోవడానికి నానా తంటాలు పడుతున్నాయి.

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

- తలమునకలైన ప్రధాన పార్టీలు
- స్లిప్‌లతోపాటే విలువైన కూపన్లు, నగదు
- గెలుపే లక్ష్యంగా అన్ని అస్త్రాలతో బరిలోకి..
- అవధులు దాటుతున్న తాయిలాల పంపిణీ
- పాలకుల వైఫల్యాలే ప్రచార అజెండాగా 'ఇండియా'

పలు రకాల ప్రలోభాలతో వారం రోజులుగా ప్రధాన పార్టీలు చెలరేగిపోతున్నాయి. రెండు రోజులుగా అది మరింతగా ఊపందుకోవడం కనిపిస్తోంది. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా అన్ని అస్త్రాలను వినియోగిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. అనుచరగణమంతా రంగంలోకి ఓటర్లకు తాయిలాలను అందించే పనిలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికే రూ.లక్షల్లో నోట్ల కట్టలు పోలీసులకు లభ్యమవుతున్నాయి. ఎన్నికల సందర్భంగా పంపిణీకి సిద్ధంగా ఉంచిన సామగ్రి తూర్పులో పట్టుబడింది. నగరంలోని తూర్పు, దక్షిణం, ఉత్తరం, దక్షిణం, భీమిలి ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని చోట్లా ఓటర్లకు గాలం వేసే కసరత్తు రాత్రీపగలూ సాగుతోంది.

ఇళ్లకు, వ్యక్తులకు బాక్సులు...

ఈనెల 10 లోపు డబ్బంతా ఓటర్లకు పంపిణీ జరిగిపోయే నెట్‌వర్క్‌తో ప్రధాన రెండు పార్టీలు పావులు కదుపుతున్నాయి. రూ.కోట్ల కొద్దీ నోట్ల కట్టలు వార్డుల్లో చెలామణిలో ఉన్నాయి. ప్రధాన పార్టీలు చేపట్టే ఈ క్రతువుతో కాంగ్రెస్, ఇండియా బ్లాక్ అభ్యర్థులు, వామపక్షాలు, ఇతర అభ్యర్థులు నివ్వెరపోతున్నారు. ఈనెల 13న జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ప్రక్రియ ఈ రెండు పార్టీల నడుమ సాగుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోనే కాకుండా విశాఖనగరంలోని నాలుగు అసెంబ్లీలు, పార్లమెంట్ పరిధిలోని మరో మూడు గాజువాక, భీమిలి, శృంగవరపుకోట స్థానాలను కలుపుకుని మొత్తంగా ఏడుచోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపోటములపై తీవ్ర భయాందోళనలతో ఉన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్‌కు ప్రచారం జరుగుతున్న, ముందే నిర్ణయించుకున్నట్టుగా రూ.30కోట్లకు దాటి ఖర్చులు చేస్తున్నారన్న చర్చ ఆ ఇరు పార్టీల శ్రేణుల్లోనూ నెలకొంది. తూర్పు, భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇరు పార్టీల అభ్యర్థులు భారీ స్థాయిలో రూ.కూపన్లను పంపిణీ చేశారు. ఇదివరకే చీరలు, బట్టలు బాక్సులు ఓటర్ల ఇళ్లకు కూపన్‌లు, ఇతర బహుమతుల బాక్సులను పంపించే ప్రక్రియ నడుస్తోంది. తాజాగా ఇది అన్ని వార్డుల్లోనూ కొనసాగుతోంది.

ఇండియా బ్లాక్, సిపిఎం, సిపిఐ విలక్షణ ప్రచార శైలి

ఈ సెగ్మెంట్లలో పోటీచేస్తోన్న ఇండియాబ్లాక్ బలపరచిన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు జిల్లాను, రాష్ట్రాన్ని పీడిస్తున్న ప్రధాన ప్రజాసమస్యలు, గడచిన 10ఏళ్లుగా బిజెపి, టిడిపి, జనసేన కూటమి, వైసిపి వైఫల్యాలనే ప్రచారంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాన్ని తీసుకున్నాయి. గాజువాకలో సిపిఎం అభ్యర్థి మరడాన జగ్గునాయుడు, పశ్చిమంలో సిపిఐ అభ్యర్థి అత్తిలి విమల పారిశ్రామిక ప్రాంత ప్రజలు, కార్మికులతో మమేకమై, తమ ప్రజా అజెండాతో వెళ్తున్నాయి.

ఎక్కడ బలహీనమో అక్కడ ప్రలోభాలు

ప్రధాన రాజకీయపార్టీలు ఎక్కడ బలహీనంగా ఉంటే అక్కడకు ఎన్నికల ప్రలోభాల సామగ్రి తరలిపోతుంది. తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఓటమి భయంతో ఇరు ప్రధాన పార్టీలు ఈ అడ్డదారులు తొక్కుతున్నారు. ఆరిలోవలో ఒక పార్టీ అభ్యర్థి రూ.3వేల విలువైన కూపన్‌లు పంచి పెడుతున్నారు. అధికార పార్టీ వాళ్లు ఇస్తే తీసుకుని తనకు ఓటేయాలంటూ మొన్నటివరకూ చెప్పిన ఆ అభ్యర్థి తాజాగా ఆరిలోవలో పెద్దఎత్తున ప్రలోభాలకు దిగడం కనిపిస్తోంది. అలాగే మద్దిలపాలెం, ఎంవిపి ఏరియాలో మరో పార్టీ అభ్యర్థి రూ.2500లు విలువైన కూపన్ కార్డులను పంచిపెడుతున్నారు. ఇప్పటికే ఓటర్లకు ఎన్నికల స్లిప్‌లను అధికార యంత్రాంగం, జివిఎంసి పంపిణీ చేసింది. వీరి వెనకే కొన్ని కార్డులు ఒక బృందం ఈ స్లిప్‌లు అందుకున్న ఓటర్లను కలుస్తోంది. మరో బృందం వచ్చి ఆ కార్డులు స్వీకరించి వారికి రూ.డబ్బులు పంపిణీ చేసి వచ్చేస్తుంది. ఈ ప్రక్రియలో రియల్ అభ్యర్థుల హల్‌చల్ నడుస్తోంది.

10వతేదీ.. ఒక్కరోజునే పంపకాల టార్గెట్?

13న పోలింగ్ కాగా, 10వ తేదీలోపే ఈ పంపకాలు సాగాలన్న డెడ్‌లైన్ పెట్టుకున్నారు. 10న అధికారులంతా శ్రీవరహా లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం (సింహాచలం)లో హడావుడిగా ఉంటున్నందున ఆ రోజే అధిక ప్రలోభాలు జరిగిపోవాలని ఈ ఇరు పార్టీల అభ్యర్థులు టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తోంది.

మోడీకి కౌంట్‌డౌన్ ప్రారంభం

- టిడిపి, జనసేన, వైసిపి విధానాలు ఒక్కటే..
- ఆ పార్టీలన్నీ బిజెపి పల్లకీ మోసేవే..
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

మాట్లాడుతున్న బివి.రాఘవులు, చిత్రంలో సత్యారెడ్డి, జగ్గునాయుడు, తదితరులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలో మోడీ సర్కారుకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి కొమ్ముకాస్తున్న టిడిపి, జనసేన, వైసిపిలకు విధానాల్లో ఏమాత్రమూ తేడా లేదని అన్నారు. గురువారం మధ్యాహ్నం విశాఖలోని గాజువాకలో ఓ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి మధ్య విధాన, రాజకీయ, సిద్ధాంతపరమైన వ్యత్యాసం ఏమీ లేదని, అందుకే బిజెపి పల్లకీని ఇరు పార్టీలు మోస్తున్నాయని అన్నారు. చంద్రబాబు బిజెపి చంకనెక్కితే జగన్ బిజెపి పంచన చేరాడని ఎద్దేవా చేశారు. విద్యుత్ సంస్కరణల బిల్లు, ఆస్తి పన్ను పెంపు, రైతుల మోటార్లకు మీటర్లు బిగించే విధానాలకు ఎపిలో జగన్ అంగీకరించడం దారుణమన్నారు. ఈ బిల్లులన్నింటికీ చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి కూడా పార్లమెంట్‌లో ఆమోదం తెలిపిందన్నారు. సిపిఎం, వామపక్షాలు, ఇండియా వేదిక కాంగ్రెస్ మాత్రమే వీటిని వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు పక్షాల మధ్యనే పోటీ నెలకొందని, బిజెపికి కొమ్ముకాసేవి, అంటకాగేవి ఒక పక్షంకాగా, ప్రజా ప్రయోజనాల కోసం ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకెళ్తున్న ఇండియా వేదిక, సిపిఎం వామపక్షాలు మరో పక్షమని అన్నారు. దేశంలో ఎలక్టోరల్ బాండ్స్ రూ.వేల కోట్లలో బిజెపికే అత్యధికంగా వెళ్లడం అందరికీ తెలిసిందేనన్నారు. సిపిఎం ఈ బాండ్ల విధానాన్ని వ్యతిరేకించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపిల్లో ఎవరికి ఓట్లేసినా ఒకటేనని, ఏ రాయితో కొట్టుకున్నా పళ్లు ఊడిపోవడం ఖాయమని ప్రజలకు హితవు పలికారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబువి మోసపు మాటలు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టిడిపి చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని రాఘవులు అన్నారు. అయితే ఈ చట్టం దోపిడీ చేస్తుందన్నది నిజమేనన్నారు. విజన్-2020 పేరుతో గతంలో చంద్రబాబు దాదాపు ఇదే చట్టాన్ని తెచ్చారని, తాజా చట్టంలో అప్పిలేట్ అథారిటీ జ్యూడిషియల్‌కి కాకుండా రెవెన్యూకు పగ్గాలు ఇవ్వడాన్ని మాత్రమే ఆ పార్టీ తప్పుపడుతోందని తెలిపారు. చట్టాన్ని మొత్తంగా సమర్థించే పార్టీ టిడిపి అని విమర్శించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం 1183 రోజులుగా కార్మికులు పోరాడుతుంటే సొంత గనులు ఇవ్వకుండా కేంద్రం అడ్డగోలుగా వ్యవహరిస్తున్నా బిజెపి చంకనెక్కిన చంద్రబాబు, పవన్ మాట్లాడడం లేదన్నారు. గతంలో గంగవరం పోర్టు స్టీల్‌ప్లాంట్‌కు అనుబంధంగా ఉండాలని కోరితే చంద్రబాబే అడ్డంపడిన విషయాన్ని గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ మనుగడకు మొట్టమొదటే చంద్రబాబునే దెబ్బకొట్టారని రాఘవులు ఉటంకించారు. సొంత గనుల్లేకుండా చంద్రబాబు హయాంలో ఎండగట్టారన్నారు. ఈ సమస్యలపై ప్రజాగళం వినిపించేందుకు కాంగ్రెస్ విశాఖ ఎంపీ అభ్యర్థి పి.సత్యారెడ్డిని, సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ విశాఖ ఎంపీ అభ్యర్థి పి.సత్యారెడ్డి మాట్లాడుతూ రూ.4 లక్షల కోట్ల విలువైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేయాలని ప్రతిపాదన చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పైనా, ప్రధాని మోడీపైనా కేసు పెట్టి జైలుదాకా ఈడ్చుకెళ్తానని అన్నారు. సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ గాజువాక ప్రాంత సుస్థిర ప్రగతికి, కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో ఉంచేందుకు తాను గెలిస్తే శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎజె.స్టాలిన్, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, కో - కన్వీనర్ జె.అయోధ్యరామ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రమణ పాల్గొన్నారు.

వాసుపల్లికి పలువురి మద్దతు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు జైన్ సంఘం మద్దతు ప్రకటించింది. గురువారం ఆశీలుమెట్టలోని వాసుపల్లి కార్యాలయానికి వచ్చి ఈ మేరకు సంఘీభావం ప్రకటించారు. గాజువాకలో మేమంతా సిద్ధం సభకు వచ్చిన సిఎం జగన్‌ను నేరుగాకలిసి తమ మద్దతు ప్రకటించామని విశాఖపట్నం జైన్ సంఘం అధ్యక్షుడు మనోజ్ను తెలిపారు. విశాఖ దక్షిణంలో తమకు సుమారు 2200 ఓట్లున్నాయని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని, ఎంపిగా బొత్స ఝాన్సీని గెలిపించుకుంటామన్నారు.

వాసుపల్లికి మద్దతు తెలిపిన యువత, జైన సంఘం సభ్యులు

మత్స్యకారుల సంఘీభావం

వాసుపల్లికి మద్దతుగా వైసిపి సీనియర్ నేత గంపల గిరిధర్, తీర ప్రాంత వాడబలిజ సాంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూగి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో 29, 37 వార్డుల మత్స్యకార నేతలు, కార్యకర్తలు వైసిపిలో చేరారు. వీరికి గిరిధర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాసారపు చిన్నారావు, నూకరాజు, ఎల్లాజీ, అప్పన్న, జగదీష్, ఎల్లయ్య, పొట్టి చిన్న, తెడ్డు శ్రీను, కొర్లయ్య, సతీష్, అమ్మోరు, రాము, తోటయ్య మొద్దు బంగారి, పిల్లా ఎల్లాజీ, కుర్మాన రాము, కదిరి బుజ్జి,వాడముల పోలరాజు, దెండేటి వెంకటరమణ, సూరాడ రాజశేఖర్, ఎల్లాజీ, వాసుపల్లి భాస్కర్, ఎల్లాజీ, వాడ వెంకటేష్, ఉమ్మిడి రాంప్రసాద్, కోలా ధనుంజయ ఉన్నారు.

వైసిపిలోకి జనసేన యువత

29వ వార్డు ఆకుల రవి ఆధ్వర్యంలో 37వ వార్డు యూత్ ప్రెసిడెంట్ ప్రసాద్, జనసేన టిడిపి నుండి యువత, మహిళలు వైసిపిలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి వాసుపల్లి గణేష్‌కుమార్ ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కె.కిరణ్, వికాస్, రాజ్ కుమార్, డి.నిర్మల, డి. రాజు, ఆకుల విజయబాబు, బి.రాకేష్‌ఉన్నారు.

ఓటేసి రండి.. హెయిర్ కట్ ఫ్రీ!

- విశాఖలో ఓ సెలూన్ షాపు యజమాని వినూత్న ఆఫర్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, దేశ తలరాతను మార్చే ఈ ఓటు విలువను తెలియజేస్తూ కంచరపాలెం మెట్టు, ముత్యాలమ్మ ఆలయం ఎదురుగా ఉన్న ఓ సెలూన్ షాపు యజమాని వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడి ఆర్కే స్మార్ట్ ది సెలూన్ అధినేత మల్లువలస రాధాకృష్ణ ఓటు వినియోగంపై ఓటర్లను చైతన్యం పరిచే క్రమంలో ఓటును సద్వినియోగం చేసుకున్న వారికి తన సెలూన్‌లో హెయిర్‌కట్ ఫ్రీ అంటూ ప్రకటించారు. దీనిపై మీడియాతో మాట్లాడుతూ, ఓటుకున్న ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతోనే తానీ వినూత్న ఆఫర్‌ను ప్రకటించానన్నారు. ఈ నెల 13న సోమవారం ఓటేసి వచ్చిన వారికి ఉచితంగా హెయిర్ కట్ చేస్తామన్నారు. తమ సెలూన్ తరపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటానని, ఇది కూడా అందులో భాగమన్నారు.

హెయిర్ కటింగ్ చేస్తున్న రాధాకృష్ణ

ఇండియాను గెలిపించాలని బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీలో పాల్గొన్న సిపిఐ అభ్యర్థి విమల, ఇండియా బ్లాక్ అభ్యర్థులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :ఇండియా బ్లాక్ తరుపున పోటీ చేస్తున్న పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గురువారం కంచరపాలెంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్, సిపిఎం, ఆమ్ ఆద్మీ తదితర ఇండియా బ్లాక్ పార్టీలు, భారత్ బచావోతో పాటు పలు ప్రజాసంఘాలు బలపరచిన సిపిఐ అభ్యర్థి అత్తిలి విమలకు కంకి కొడవలి గుర్తుపైనా, విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పి.సత్యారెడిడకి హస్తం గుర్తుపై ఇవిఎంలో సీరియల్ నెంబరు నాలుగులో ఉన్న గుర్తులపై బటన్ నొక్కి, ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కంచరపాలెం మెట్టు వద్ద ప్రారంభమైన ర్యాలీలో సిపిఐ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, జిఎస్.జె అచ్యుతరావు, ఎం.మన్మధరావు, ఎస్.కె రెహమాన్, క్షేత్రపాల్, నాయకులు నల్లయ్య, నాగభూషణం, ఆదినారాయణ, పైలా ఈశ్వరరావు, గురుబాబు, ఎండి బేగం పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 47, 48 వార్డులో ఇండియా బ్లాక్ బలపరిచిన ఉత్తర నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్కరాజు రామారావు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎపికి ప్రత్యేకహోదా, విశాఖ రైల్వేజోన్ వంటి విభజన హామీలను నెరవేర్చక మోసపుచ్చిన బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన కూటమిని, ప్రశాంతమైన విశాఖను గంజాయి కేంద్రంగా మార్చివేసిన సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపిని ఓడించాలన్నారు. ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా సత్యారెడ్డిని గెలిపించాలని కోరారు. సిపిఎం, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

47వ వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామారావు

కూటమి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : యలమంచిలి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ బుధవారం రాత్రి మండలంలోని రామన్నపాలెం, భోగాపురం, దుప్పుతూరు, వెదురువాడ, పూడి పునరావాస కాలనీ తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రామన్నపాలెం గ్రామంలో సర్పంచ్ కూర్చోవడానికి కుర్చీ లేని పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో మార్పులు చేర్పులు జరుగుతాయన్నారు.

దేవరాపల్లి : మాడుగుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి మండలంలోని చిననందిపల్లి, పెదనందిపల్లి, ములకలాపల్లి, వేచలం, మామిడిపల్లి, ఎం.అలమండ గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎం.అలమండలో వైసిపి సీనియర్ నాయకులు గొర్లె సన్యాసినాయుడు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, పోతల పాత్రు నాయుడు, ఎంపీటీసీ రెడ్డి లక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ జీవిఎంసీ విలీన ఎరుకువానిపాలెం, రాజుపాలెం, గొర్లివానిపాలెం, వల్లూరు గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు.

భీమునిపట్నం : మండలంలోని లక్ష్మీపురం, సింగనబంద, నారాయణరాజు పేట గ్రామాల్లో టిడిపి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, గాడు వెంకటప్పడు, డిఎఎన్.రాజు, నాయకులు గాడు తాతి నాయుడు, ఎస్.అప్పారావు, బోని వెంకటరమణ, ఎం.పైడినాయుడు, కనకల వెంకటరమణ పాల్గొన్నారు.

పిఎం పాలెం : తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యాన జివిఎంసి ఆరో వార్డు పరిధి పి.ఎం.పాలెం సమీపంలో గురువారం 300 మంది టిడిపి అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. గంటా రవితేజ పాల్గొన్నారు.

విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపిని ఓడించాలి

సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

ప్రజాశక్తి- అనకాపల్లి

దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని, బిజెపి అభ్యర్థులను ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ జిల్లా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశంలో 50 శాతం ఎన్నికలు పూర్తికాగా, బిజెపి ఓటమి చెందుతుందని భావిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా మతతత్వాన్ని, విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అనకాపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ ఎలాగైనా గెలవడం కోసం బయట నుండి వేలాది మందిని తీసుకొచ్చి జిల్లాలో గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే చోడవరం, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల్లో అల్లర్లు సృష్టించారని గుర్తు చేశారు. జిల్లాలోని ఫార్మా కంపెనీలు, ఎస్ఇజెడ్, ఎన్‌టిపి, ఖనిజ సంపదను దోచుకోవడానికే సీఎం రమేష్ అనకాపల్లి నుండి పోటీ చేస్తున్నారని, ఆయనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని దోచుకుంటారని తెలిపారు. అందుకే ఆయన గెలవడం కోసం కోట్ల రూపాయలు మంచినీళ్లలాగ ఖర్చు చేస్తున్నారని, దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. బ్యాంకులను దోపిడీ చేసి వేలాది కోట్లు దిగమింగిన రమేష్‌పై లెక్కకు మించిన క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దని హితవుపలికారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసేది లేదని మోడీ చేత ఒక్క ముక్క కూడా చెప్పించలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం అమ్మేసి భారతదేశాన్ని దివాళా తీయిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండలం కమిటీ సభ్యులు కాళ్ళ తేలయ్యబాబు, బుగిడి నూకప్పారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరామ్, చిత్రంలో తేలయ్యబాబు, నూకప్పారావు

విద్యుదాఘాతానికి చూలు ఆవు మృతి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని తిమ్మరాజు పేట గ్రామంలో గురువారం విద్యుత్ స్తంభం నేల కూలి విద్యుత్ షాక్‌కు గురై లక్ష రూపాయలు విలువ చేసే చూలుకట్టిన ఆవు మృతి చెందింది. తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన కర్రి జగన్నాథరావుకు చూలు కట్టిన గ్రామంలో పంట పొలంలో గడ్డి మేస్తుంది. ఆ ప్రాంతంలో అప్పటికే శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభం నేల కూలిపోవడంతో కిందపడిన విద్యుత్ సరఫరాతో ఉన్న తీగను ఆవు కాలుకు తగిలింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో బాధిత రైతు కర్రి జగన్నాథరావుకు లక్ష రూపాయలు నష్టం వాటిలింది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నష్టపరిహారం మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.

సంఘటనా స్థలంలో ఆవు మృతదేహం వద్ద బాధిత రైతు

12, 13 తేదీల్లో ఎన్నికల పత్రికా ప్రకటనలకు
ముందస్తు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి- అనకాపల్లి

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముందు రోజు 12న, పోలింగ్ రోజు 13న పత్రికలలో వేసే ప్రకటనలకు పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజుల ముందుగా ఎంసిఎంసి ధ్రువీకరణ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. పత్రికల యాజమాన్యాలు కూడా సదరు ఎంసిఎంసి ధ్రువీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని స్పష్టం చేశారు. పోటీ చేసే అభ్యర్థి, పార్టీ తరపున వేరొక సంస్థ లేదా వేరే వ్యక్తి ఇచ్చే ప్రకటనలకు కూడా ఇది వర్తిస్తుందని తెలిపారు.

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536/2011 (Public Interest Foundation & Ors. Vs Union of India and Anr.)

Name and address of Candidate : **RAMESH NAIDU PETCHETTI,** **D.No.1-189, Pydiwada Agraharam, Asakapalle, Sabbavaram Mandal, Anakapalle-531001, Andhra Pradesh**
Name of the Political Party : **NAVRANG CONGRESS PARTY**
Name of the Election: **GENERAL ASSEMBLY ELECTIONS**
Name of the Constituency : **31 - PENDURTHI ASSEMBLY**

I, **Mr. Ramesh Naidu Petchetti** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(a)	FIR No. with name and address of Police Station concerned	FIR No: 141/2021, Sabbavaram Police Station,	FIR No: 451/2019, the Sub-Inspector of Sabbavaram Police Station,
(b)	Case No. with Name of the Court	CC-613/2022, II Additional Civil Judge cum XII Additional Metropolitan Megistrate Anakapalli.	CC 1054/2022, II Additional Civil Judge cum XII Additional Metropolitan Megistrate Anakapalli.
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section ..... of IPC, etc.)	U/S 294, 323 R/W 34 of IPC	U/S 324, 511, 427, 506, 294 R/W 34 of IPC
(d)	Brief description of offence	1. Sings, recites of utters any obscene song, ballad or words in or near any public place. 2. Voluntarily causes hurt.	1) Voluntarily causing hurt by dangerious weapons. 2) Punishment for attempting to commit offences punishable with imprisonment for life or other imprisonment. 3) Whoever commits mischief and thereby causes loss or damages to the amount of Rs. 50 or upwards. 4) Criminal intimidation 5) Sings, recites or utters obscene song, ballad or words in or near any public place.
(e)	Whether charges have been framed (mention YES or NO)	YES	YES
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Charges framed under section 294, 323, read with Section 34 of IPC	Charges framed under section 324, 511, 427, 506, 294, read with Section 34 of IPC
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings. (Mention YES or NO)	No	No

(6) Cases of conviction
(i) I declare that I have not been convicted for any criminal offence. (Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE.

RAMESH NAIDU PETCHETTI

వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిపి సూరిబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి

13న జరగనున్న ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడులను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎంపిపి గొర్లి సూరిబాబు ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం కోడూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. సమావేశంలో కోడూరు సర్పంచ్ సేనాపతి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ జలజ, అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. జీవీఎంసీ 82వ వార్డులో కార్పొరేటర్ మండపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీ బి.వి.సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కశింకోట : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ గురువారం కశింకోటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

దేవరాపల్లి : వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూడి ముత్యాలనాయుడు, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసిపి నాయకులు బూరె బాబురావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ యేకోనో హోటల్‌లో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పిఎస్.రాజు ఆధ్వర్యంలో పరవాడ మండలంలోని ప్రజా ప్రతినిధులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని గజమాల, సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయం కోసం కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచులకు, ఎంపీటీసీలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసిపి పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు తిప్పల గురుమూర్తిరెడ్డి, నాయకులు బైలపూడి భగవాన్ జైరాం, చుక్క రాము నాయుడు, కోన రామారావు, నదియా, వైస్ ఎంపీపీలు బంధం నాగేష్, బూన రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి సమీపంలోని బొడ్డపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. ఎంవిపి కాలనీలోని నివాసంలో వారికి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సాడి నరేష్, సాడి అప్పారావు, చుక్క రమణ, వై.మోహన్, తౌడంగి రామారావు, డి రవికుమార్, ఎం.తిరుపతిరావు, నర్సింగ్, రాము, రవితేజ సహ 50 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో భీమిలి పార్టీ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, కొయ్య ప్రసాదరెడ్డి, చెన్నా నర్సింగరావు, కంచరాపు శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం నుంచి బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న జి.శరత్‌బాబు అనుచరులతో కలిసి వైసిపిలో చేరారు. వారికి రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చొక్కాకుల వెంకటరావు, సనపల చంద్రమౌళి, కెవి బాబా పాల్గొన్నారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September , 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 535 of 2011 (Public Interest Foundation 7 Ors. Vs. Union of India and Anr.)

Name and address of candidate : **LAKKARAJU RAMA RAO,** D-NO 30-55-12, APPIKONDA RH COLONY, VADLAPUDI POST, GAJUW AKA, VISAKHAPATNAM-530046.

Name of the political party : **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates shouldwrite "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTIONS - 2024**

Name of the Constituency : **23-VISAKHAPATNAM NORTH ASSEMBLY CONSTITUENCY**

I **LAKKARAJU RAMA RAO**, a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal Antecedents:

Sl. No.	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name Court & date(s) of order(s)	Description of offence (s) & Punishment imposed
1	Not Applicable	FIR NO 27/2024,S.V.U Campus PS Tirupathi District	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
2	Not Applicable	FIR NO 57/2024, Vedayapalem PS Sri Potti Sriramulu Nellore District.	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
3	Not Applicable	FIR NO 79/2024, Kadapa 1 Town PS YSR District	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
4	Not Applicable	FIR NO 16/2024, Sattenapalli Town PS Palnadu District	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
5	Not Applicable	FIR NO 55/2024, Srikakulam Rural PS Srikakulam District	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
6	Not Applicable	FIR NO 95/2024, Gajuwaka, Visakhapatnam District	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
7	Not Applicable	FIR NO 104/2024, 1 Town PS Vizianagaram District.	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
8	Rajajmundry 6th Additional Judical 1st Class Megistrate	FIR NO 25/2018, CS No. 25/2018 Rajahmundry 2 Town PS Rajamahendravaram Urban	173 (2) CRPC, 5 R/W 7 of the (Cessation of Liabilities) 2017, The Candidates name has been shown as A5 in the above case in which the main accused i.e. A1 to A4 had allegedly committed the offence which is punishable under the afore mentioned sections	Not Applicable	Not Applicable
9	Not Applicable	FIR NO 96/2024, Rajahmundry 3 Town, PS East Godavari District.	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable
10	Not Applicable	FIR NO 95/2024, Tadepalli PS Guntur District	151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification	Not Applicable	Not Applicable

"In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency

Sd/- LAKKARAJU RAMA RAO,
23-VISAKHAPATNAM NORTH ASSEMBLY CONSTITUENCY

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ప్రజాశక్తి- నక్కపల్లి :ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 6,7,8వ తేదీల్లో పోస్టల్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఒకరోజు పొడిగించడంతో గురువారం కూడా ఎన్నికలు జరిగాయి. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తం 2413 మంది ఉద్యోగులకు గాను 2123 మంది ఉద్యోగులు ఈ నాలుగు రోజుల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారని, 89.5 శాతం ఓటింగ్ నమోదయినట్లు ఆర్వో గీతాంజలి వెల్లడించారు.

ప్రచారం చేస్తున్న అనిత

అనిత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని గునుపూడి గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులు, ఉపాధి కూలీలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. తాను గెలిస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు కురుందాసు నూకరాజు పాల్గొన్నారు .

'పార్టీ మారినా ఇబ్బంది లేదు'

ప్రజాశక్తి - చీడికాడ:తమ పార్టీలో ఉన్న నాయకుడు వేరే పార్టీలోకి మారినంత మాత్రాన ఇబ్బంది ఏమీ లేదని, ఇప్పుడే పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కృషి చేసి గెలిపించుకుంటామని వైసిపి నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పరవాడ మహేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ డైరీ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ, చీడికాడ పాల సంఘం అధ్యక్షులు పరవాడ అప్పారావు మాట్లాడుతూ, చీడికాడ వైసిపి మండల పార్టీ అధ్యక్షులుగా, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులుగా, జిల్లా రైతాంగ విభాగం అధ్యక్షులుగా పని చేసిన ఎర్ర అప్పారావు హఠాత్తుగా పార్టీ మారడంపై తమ పార్టీకి నష్టమేమీ లేదని, పైగా లాభమేనన్నారు. గ్రామంలో పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తల కృషి చేస్తారని వారు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరామ్మూర్తి ప్రచారం

ప్రజాశక్తి-గొలుగొండ:కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నర్సీపట్నం అభ్యర్థి రుత్తల శ్రీరామ్మూర్తి అన్నారు. గురువారం మండలంలోని పాతకృష్ణదేవిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం వైసీపీ రైతులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. రైతులకు మేలు జరిగేలా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను రూపొందించామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల సుబ్బన్న, డిసిసి చైర్మన్ కన్నూరు సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, నాయకులు రామానాయుడు, మేకా సత్యనారాయణ, రాధాకృష్ణ, మేకా భాస్కరరావు, మేకా సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని సిహెచ్. నాగాపురం గ్రామంలో వైసిపి నాలుగవ వార్డు మెంబర్ విసం శ్రీను, మాజీ సర్పంచ్ కొల్లగాని రామారావు ఆధ్వర్యంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ, సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు చేస్తున్న పనులు నచ్చలేదని, తనకు ఇల్లు ఇస్తానని లంచం తీసుకుంటున్నాడని, ఆయన చేసిన తప్పులను త్వరలోనే బయట పెడతానని శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో సేనాపతి వరహాలు బాబు, అప్పన సత్తిబాబు, అప్పన నాగేష్ పాల్గొన్నారు.

నక్కపల్లి:పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పాయకరావుపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని చీడిక గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు పార్టీలో చేరారు. నక్కపల్లిలో క్రిష్ టౌన్ షిప్‌లో ఆమె స్వగృహంలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాకేష్ కుమార్

ఎన్నికలను పక్కాగా నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకులు రాకేష్ కుమార్

ప్రజాశక్తి -నక్కపల్లి:ఎన్నికలను పక్కాగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రాకేష్ కుమార్ సూచించారు. గురువారం ఆయన స్థానిక ఆర్‌ఓ కార్యాలయాన్ని సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్ల అమలుపై ఆర్‌ఓ గీతాంజలిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక ఎన్నికల అధికారులు పాల్గొన్నారు .

గణబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి శ్రేణులు

ఘనంగా గణబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గోపాలపట్నం : గోపాలపట్నంలోని విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు , అభిమానుల సమక్షంలో బర్త్ డే కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, మీరంతా తనపై చూపిన ప్రేమకు కృతజ్ఞతతో ఉంటానన్నారు. వైసిపి అవినీతి పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ప్రభుత్వం రాబోతుందని తెలిపారు.

టిపిటి కాలనీలో 'జైభారత్' ప్రచారం

ప్రజాశక్తి-సీతమ్మధార : సీతమ్మధార టిపిటి కాలనీలో జై భారత్ నేషనల్ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వివి.లక్ష్మీనారాయణ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ కేంద్రంగా గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని, యువత జీవితాలు నాశనమవుతున్నాయని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పుడే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటారని చెప్పారు. ఉత్తర నియోజకవర్గంలో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైసిపి భీమిలి మ్యానిఫెస్టో విడుదల

ప్రజాశక్తి -భీమునిపట్నం : వైసిపి భీమిలి నియోజక వర్గ మేనిఫెస్టోను ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తగరపువలసలో ఆర్‌టిసి బస్సు కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని, ఫిషింగ్ జెట్టి నిర్మాణం పూర్తి చేసి మత్స్య కార యువతకు ఉపాధి కల్పిస్తామని, చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని, తగరపువలసలో ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను నియోజక వర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరని ముత్తంశెట్టి విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో ఇదే నియోజకవర్గం నుంచి ఎన్నికై రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన గంటా శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఆయన

మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

హయాంలో వేసిన శిలాఫలకాలు నేటికీ వెక్కిరిస్తున్నాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో జెడ్‌పి వైస్ ఛైర్మన్ ఎస్.గిరిబాబు, పద్మనాభం ఎంపిపి కె.రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి.పెదబాబు, పార్టీ నాయకులు జి.వెంకటరెడ్డి, ఎస్.కరుణాకరరెడ్డి, ఎం.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు

'ఉత్తరం'లో వైసిపి ఆత్మీయ సమావేశాలు, ప్రచారాలు

23వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 23వ వార్డు పరిధి ప్రియదర్శిని కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు ఆత్మీయసమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారం చేశారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, బాక్సర్ రాజు, మొల్లి అప్పారావు, జివి రమణి పాల్గొన్నారు.

49వ వార్డు పరిధి వైభవ్ పార్కులో ఎన్జీజీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కెకె.రాజు సమావేశం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లు శంకరరావు, ఎన్జీజీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పార్వతీశ్వరరావు, పి బలరాం స్వామి, కె.రామచంద్ర రాజు, కృష్ణమోహన్, ఆర్.శ్రీనివాసరావు, సాంబశివరావు, రాజారావు, పి.శ్రీనివాసరావు, కాలనీ పెద్దలు పి.బంగార్రాజు, చంద్రమౌళి, బాల చెన్నయ్య పాల్గొన్నారు.

జివిఎంసి 55వ వార్డు కార్పొరేటర్ కెవిఎన్ శశికళ ఆధ్వర్యాన ధర్మానగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కెకె.రాజు మాట్లాడుతూ, గడిచిన ఐదేళ్లలో అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు.

725కి చేరిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో మూడు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో గురువారం నాటికి 725 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం డైట్‌లో ఏర్పాటు చేసిన 5 పోలింగ్ కేంద్రాల్లో 1174 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగుతోంది.

పూర్తయిన హోమ్ ఓటింగ్

నియోజకవర్గంలో 509 మందికి గాను 494 మంది ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన 15 మందిలో కొందరు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఇంకొందరు దూర ప్రాంతాల్లో ఉన్న బంధువుల వద్దకు వెళ్లడం తదితర కారణాల వల్ల ఓటు హక్కును వినియోగించు కోలేక పోయినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం, పరదేశిపాలెం సబ్‌స్టేషన్లు బోయపాలెం ఇండస్ట్రియల్ 11 కెవి నిర్వహణ పనుల నిమిత్తం ఆనందపురం మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని బోయపాలెం, గంభీరం, గంభీరం ఎపిఐఐసి, కొత్తకల్లివానిపాలెం తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర

జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి అన్నారు. చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, పాయకరావుపేట, ఎలమంచిలి నియోజకవర్గ కేంద్రాలలో జరుగుతున్న సెక్టార్ అధికారుల శిక్షణా కార్యక్రమాల్లో గురువారం ఎస్‌పి కెవి.మురళీకృష్ణతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు మినిస్టీరియల్ అధికారాలు ఉంటాయని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుండి ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రి పోలింగ్ సిబ్బందిని తీసుకువెళ్లడం మొదలు, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసి తిరిగి వారిని సరంజామాతో సహా రిసెప్షన్ కేంద్రాలకు సురక్షితంగా తీసుకువచ్చే వరకు సెక్టార్ అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. రూట్ ఆఫీసర్ల సహకారంతో పోలింగ్ సిబ్బందిని బూత్‌లకు చేర్చడం, వారికి అనువైన పరిస్థితులను కల్పించడం చేయాలన్నారు. మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందులలు ఏర్పడినా వెంటనే పరిష్కరిచాలన్నారు. సెక్టార్ అధికారులకు వారి పరిధిలో ఉన్న ప్రదేశాలు, గ్రామాలలో గల వాతావరణం, రాజకీయ, శాంతి భద్రతల పరిస్థితి క్షుణ్ణంగా తెలిసి వుండాలని సూచించారు. ప్రజలను, సిబ్బందిని సంయమనంతో ప్రోత్సాహించాలన్నారు. ఎస్‌పి మురళీకృష్ణ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ముందుగా ఆయా ప్రాంతాలను పరిశీలించి పోలీసు వారికి తగిన సమాచారం అందించాలని ఆదేశించారు. సెక్టార్ అధికారికి పోలీసు వారు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటారని

మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి,చిత్రంలో ఎస్‌పి, ఎన్నికల పరిశీలకులు

చెప్పారు. ఈ సమావేశాలలో జనరల్ అబ్జర్వర్ దల్జీత్ సింగ్, పోలీసు పరిశీలకులు డాక్టర్ రాకేష్ కుమార్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తాశీల్దార్లు, డిటిలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

ప్రజాశక్తి-దేవరాపల్లి

పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పినకోట గ్రామంలో గురువారం మలేరియా దోమల నివారణ మందును వైద్య సిబ్బంది ప్రతి ఇంటిలోనూ పిచికారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా మలేరియా అధికారి బివిఎస్ ప్రసాదరావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో మలేరియా దోమలు ప్రభల కుండా జాగ్రత్తలు వహించాలన్నారు. దీనికి ముందు ల్యాబ్‌లో రికార్డులు తనిఖీ చేశారు. మలేరియా పాజిటివ్ కేసులు వచ్చిన చోట రక్తపూతలు సేకరించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. దోమ పుట్ట కూడదు, దోమ కుట్ట కూడదు నినాదంతో 2027 నాటికి మలేరియా రహిత రాష్ట్రంగా చేయడానికి సిబ్బంది కృషి చేయాలని కోరారు. గుర్తించిన గ్రామాల్లో వేగవంతంగా స్ప్రేయింగ్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి జి.వెంకటేష్, అసిస్టెంట్ మలేరియా అధికారి ఏజె.సత్యనారాయణ, ఎన్‌విబి డిసిపి అధికారి శ్రీనివాసరావు, సబ్ యూనిట్ అధికారి బాబూరావు, ఎంపీహెచ్‌ఓ గంగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ రవిశర్మ. పర్యవేక్షకురాలు సావిత్రి, ఆప్తాలమిక్ అధికారి రమణబాబు, శ్రీదేవి, అశ్వని, సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీని పరిశీలిస్తున్న జిల్లా అధికారి ప్రసాదరావు

ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల
పవర్ లిఫ్టింగ్ పోటీలకు డైట్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-అనకాపల్లి

తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఈ నెల 20 నుండి 25వ తేదీ వరకు జరుగు అంతర్ విశ్వ విద్యాలయాల పవర్ లిఫ్టింగ్ పోటీలకు స్థానిక దాడి ఇనిస్టిటూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్ కళాశాల విద్యార్థి ఎంకె.లలిత ఈశ్వరరావు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బిసిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. గత నెల 10న విజయనగరం జెఎన్‌టియులో జరిగిన ఇంటర్ కాలేజియాట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో లలిత ఈశ్వరరావు గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వెల్లడించారు. తమ కళాశాల విద్యార్థి అంతర్ విశ్వ విద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు పాల్గొనడం పట్ల కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డీన్‌లు డాక్టర్ కే పార్వతి, కృష్ణనాగ్, కళాశాల అధ్యాపక, అధ్యకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

లలిత ఈశ్వరరావు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-మునగపాక

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ సమక్షంలో మునగపాక గ్రామానికి చెందిన 100 మంది గురువారం టీడీపీలో చేరారు. వారికి సాయి కష్ణ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దాడి ముసిలి నాయుడు, టెక్కలి పరశురామ్, మొల్లేటి సత్యనారాయణ, దాడి శివ, పెంటకోట శ్రీరామ్మూర్తి, బీలా శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.